క్లుప్తంగా

మహిళా కార్మికుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావిస్తా..



మహిళా కార్మికులు, యాజమాన్యంతో ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: రాష్ట్రంలో మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తెలిపారు. సత్తుపల్లి మండలం తాళ్లమడలోని గ్రాండ్ ఫర్నీచర్ షోరూంను సోమవారం సందర్శించిన ఆమె మహిళా కార్మికులతో మాట్లాడారు. పరిశ్రమ ఏర్పాటుద్వారా మహిళలకు ఉపాధినిస్తున్న గ్రాండ్ ఫర్నీచర్స్ యజమాని ఎస్.కే.మౌలాలీని అభినందించారు. ఈ కార్యక్రమంలో వంగరి రాకేష్, అనస్‌ఖాన్, అరుణ, లక్ష్మి, శ్యామల, త్రివేణి, శ్రీదేవి, లత పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రిని కలిసిన మువ్వా



సత్తుపల్లి: తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరిలను టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు సోమవారం హైద్రాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న మల్లాది వాసు, సవిత దంపతులు

మధిర: మధిర పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఉన్న వినాయకుడి గుడి వద్ద సోమవారం నిరుపేదలకు అన్నదానం చేశారు. మధిర మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత దంపతుల వివాహ వార్షికోత్సవంతో పాటు మల్లాది వాసు పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ముందుగా బంజారా కాలనీలోని శ్రీ లక్ష్మి, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, మోదుగు బాబురావు, ప్రశాంత్, రావి కోటేశ్వరరావు, బాదా కృష్ణారెడ్డి, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, రామిరెడ్డి, లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా

కారేపల్లి: బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్ పార్టీ పదవితో పాటు క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించిన ఆయన రాజీనామా పత్రాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుకు అందజేసినట్లు పేర్కొన్నారు. తొడితలగూడెం ఎంపీటీసీగా న్యూడెమోక్రసీ నుంచి గెలిచిన ఉమాశంకర్ ఆతర్వాత బీఆర్‌ఎస్‌లో చేరి మండల అధ్యక్షుడిగా పని చేస్తున్నారు.


కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

వైరా: రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ జీఓ విడుదల చేయడం పట్ల వైరా కమ్మ జన సేవా సమితి నాయకులు హర్షం ప్రకటించారు. వైరాలోని కమ్మవారి కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కమ్మ జన సేవా సమితి అధ్యక్షుడు చింతనిప్పు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కమ్మ కులస్తుల చిరకాల కోరిక సీఎం రేవంత్ రెడ్డి తీర్చడం హర్షణీయం అన్నారు. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరికి, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు కట్టా కృష్ణార్జునరావు, సూర్యదేవర శ్రీధర్, డాక్టర్ కాపా కృష్ణమూర్తి, దామా వీరయ్య, చింతనిప్పు రాంబాబు, మందడపు మధుసూధనరావు, శ్రీరామనేని విజయ భాస్కర్ తదితరులున్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు



వైరాలోని పరీక్షా కేంద్రంలో విద్యార్థులు



సత్తుపల్లిలో పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న హెచ్‌ఎం వీర్ల సరోజిని

పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సత్తుపల్లి, మధిర, వైరా మూడు నియోజకవర్గాల వ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 8,370 మంది విద్యార్థులకు గాను.. 8,350 మంది హాజరుకాగా 20 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష సమయానికంటే ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకొని.. వారికి కేటాయించిన గదులను హాల్ టికెట్ల వారీగా నోటీస్ బోర్డులపై అంటించగా విద్యార్థులు వెతుకులాడుకున్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది ఆయా కేంద్రాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. విద్యార్థులతో.. పరీక్షా కేంద్రాల వద్ద సందడి నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్



ఏన్కూరులో పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు



కొణిజర్లలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు



ముదిగొండ: బాణాపురం పరీక్షా కేంద్రం వద్ద వేచిచూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు



చింతకాని: నాగులవంచ పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు



కొణిజర్ల: నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



ఎర్రుపాలెం: పోలీస్‌స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలను తీసుకొస్తున్న దృశ్యం



తల్లాడ: విద్యార్థులను తనిఖీ చేస్తున్న తల్లాడ చీఫ్ సూపరింటెండెంట్ ప్రసూన



కారేపల్లి హైస్కూల్ పరీక్ష కేంద్రంలో..



వేంసూరులో..



వేంసూరు: క్యూలో ఉన్న విద్యార్థులు



కొణిజర్ల: పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు



వైరా: పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్లు సరిచూసుకుంటున్న విద్యార్థులు



సత్తుపల్లిటౌన్: పరీక్షా హాల్‌లో విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మధిర: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్ట్ పోటీలకు ఎంపికయ్యారు. మధిర మండల జానపద కళారూపాలు – జాతరలు అనే అంశంపై తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ శీలం ఇందిర పర్యవేక్షణలో ప్రాజెక్టును రూపొందించారు. కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారు రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల నుంచి వివిధ అంశాలపై వచ్చిన ప్రాజెక్టులను పరిశీలించి ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేస్తారు. దీనిలో భాగంగా మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైంది. ఈ పోటీలకు ఎంపికైన వారిలో షేక్ షారుక్ ఖాన్, బి.సతీష్, టి.శ్యామ్, డి.శ్రీను, రాజు ఉన్నారు. ఈ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

సత్తుపల్లిలో పోలీసుల కవాతు



సత్తుపల్లిలో కవాతు నిర్వహిస్తున్న సీఐ కిరణ్, కేంద్ర బలగాలు

సత్తుపల్లి: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని సత్తుపల్లి సీఐ టి.కిరణ్ అన్నారు. సోమవారం సాయంత్రం సత్తుపల్లిలో సీఐఎస్ఎఫ్ కేంద్ర సాయుధ బలగాలతో పట్టణంలో కవాతు నిర్వహించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అందరు సహకరించాలని కోరారు.

అంగన్‌వాడీల్లో పోషణ మాసోత్సవాలు



సత్తుపల్లిటౌన్: అయ్యగారిపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న సూపర్‌వైజర్ మహాలక్ష్మి, తదితరులు



ఎర్రుపాలెం: మాట్లాడుతున్న ఏసీడీపీఓ కృష్ణశ్రీ

సత్తుపల్లిటౌన్/ఎర్రుపాలెం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రతిరోజు సమతుల్య ఆహారం, చిరుధాన్యాలు అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి, ఐసీడీఎస్ ఏసీడీపీఓ జి.కృష్ణశ్రీ తెలిపారు. సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారిపేట–5, ఎర్రుపాలెంలోని బచ్చిరెడ్డిపాలెం గ్రామంలోని సోమవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు, చిరుధాన్యలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వయస్సు తగిన బరువు తప్పకుండా ఉండేలా పిల్లలకు పోషకాలు అందించాలని సూచించారు. గర్భిణులకు 12శాతం హిమోగ్లోబిన్ ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాధ, రహ్మతున్నీసా, స్వాతి, రమాదేవి, సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణకుమారి, రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకోవాలి



ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మధిరరూరల్: శరీరంపై పొడలు(మచ్చలు) అనగా.. నొప్పిలేని, స్పర్శలేని మొద్దు బారిన, రాగి రంగులో మచ్చలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని లంకా కొండయ్య తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు, జిల్లా కుష్టువ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డాక్టర్ వేణుమాధవ్ ఆదేశాల మేరకు దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యులు పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారామెడికల్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం మడుపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను పరిశీలించారు. ఈ సందర్భంగా లెప్రసీ నోడల్ పర్సన్ కొండయ్య మాట్లాడుతూ.. అరికాలిలో పుండు ఉంటే ఆరోగ్య సిబ్బందికి తెలియపరచాలని, ప్రత్యేకంగా వైద్యులు పరీక్ష చేసి వారికి తగిన చికిత్స అందిస్తారని తెలిపారు. ఈ నెల 11 నుంచి 24 వరకు లెప్రసీ సర్వే జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం సంపూర్ణ ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకోదండ రామాలయం నూతన కమిటీ ఎన్నిక



సమావేశం నిర్వహిస్తున్న పాలకమండలి సభ్యులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని శ్రీకోదండ రామాలయం నూతన పాలకవర్గాని 2024–2027 సంవత్సరానికి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా కొత్తూరు సత్యనారాయణ, కార్యదర్శిగా అనుమోలు సురేష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా మోరిశెట్టి సాంబశివగుప్తా, గౌరవ అధ్యక్షులుగా చలసాని సాంబశివరావు, సహాయ కార్యదర్శులుగా కొత్తూరు రాజేష్, గుండు ఉమామహేశ్వరరావు, కోశాధికారిగా తోట రమేష్‌బాబులతో పాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా జాకీర్ హుస్సేన్



షేక్ జాకీర్ హుస్సేన్

మధిరరూరల్: మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన జాకీర్ హుస్సేన్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఉన్న మహ్మద్ అలీ మృతి చెందడంతో కోఆప్షన్ పదవి ఖాళీగా ఉంది. దీంతో ఈ పదవికి సోమవారం మధిర మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించగా కాంగ్రెస్ పార్టీకి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ ఒక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయగా, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఆయనకు నియామకపు పత్రాన్ని అందజేశారు. సామాన్య రైతు కుటుంబానికి చెందిన ఆయన కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటున్నాడు. భట్టి విక్రమార్క ఆశీసులతో ఆయన ఈ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఏన్కూరు: మండల కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శివాలయం 12వ వార్షిక మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక కుంకుమ పూజలు



కుంకుమ పూజ నిర్వహిస్తున్న మహిళలు

వేంసూరు: మండల పరిధిలోని భీరపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ సీతారామ చంద్ర, లక్ష్మణ, శీతాల పరమేశ్వరి, నూతన శిఖర ఆంజనేయ శివలింగ, నందీశ్వర విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో భాగంగా సోమవారం సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం పంచగవ్య పంచామృత, పంచకషాయ, ఓషధీ అధివాసములు, క్షీరాదివాసం, హోమం, గ్రామంలో ప్రభూత బలిహరణ, ప్రదోష కాలార్చన నీరాజన మంత్రపుష్పం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఇశ్రాయేలు

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి గ్రామంలో నిరుపేదలకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఇశ్రాయేలు ఆధ్వర్యంలో సోమవారం 50 కుటుంబాలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల మందల దేవసహాయం, వెంకట్, క్రైస్తవులు, పేదలు పాల్గొన్నారు.

గురుకులాల్లో వసతులు కల్పించాలి



వంటగదిని పరిశీలిస్తున్న ఆర్సీఓ అంజలి

మధిర: కృష్ణాపురం సమీపంలో ఉన్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని ఆర్సీఓ అంజలి కోరారు. గురుకుల పాఠశాలలను సోమవారం ఆమె తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ(టీజీపీఏ), మండల కమిటీలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరచాలని కోరారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ.. పదిలో ఉత్తమ ప్రతిభ చాటిన వారికి తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ తరఫున ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ కోట లోకేష్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, నాయకులు కిరణ్, రవికుమార్, రాము, రవీంద్ర కుమార్, సుధాకర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సమరయోధుడు లక్ష్మీనర్సయ్య మృతి



లక్ష్మీనర్సయ్య (ఫైల్)

ఎర్రుపాలెం: మండలకేంద్రానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు గుడిపుడి లక్ష్మీనర్సయ్య(96) సోమవారం మృతి చెందారు. ఈయన గత కొద్ది రోజు లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈయన మృతి పట్ల పలువురు స్థానికులు సంతాపం తెలిపి సానుభూతి వ్యక్తం చేశారు.

పేదల పక్షపాతి మోరంపూడి



మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్

సత్తుపల్లిటౌన్: ఉద్యమాలు చేపట్టి కార్మిక, కర్షక, పేద వర్గాల పక్షపాతిగా కమ్యూనిస్టు నాయకుడు మోరంపూడి పుల్లారావు నిలిచారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. సత్తుపల్లిలోని శ్రీలక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగిన మోరంపూడి పుల్లారావు సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్యభూమిక పోషించారని.. ఆయన పోరాట స్ఫూర్తితో పేదల పక్షాన ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, భారతి, వెంకటేశ్వర్లు, రాజబాబు, కె.పుల్లయ్య, పాండు, శ్రీను పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు నివాళి



వెంకటేశ్వరరావు మృతదేహంపై కాంగ్రెస్ జెండా కప్పుతున్న నాయకులు

వైరా: వైరా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ గ్రంథాలయ చైర్మన్ దొడ్డా వెంకటేశ్వరరావు మృతికి సోమవారం పలువురు నివాళులు అర్పించారు. మృతదేహంపై డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ జెండా కప్పి నివాళులు అర్పించారు. వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండలాధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, పమ్మి అశోక్, బొర్ల గంగారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, పోలా శ్రీనివాసరావు, బండారు నాగరాజు, వేముల కుమార్ తదితరులు నివాళులు అర్పించారు.

'గేట్'లో పలువురికి ర్యాంకులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం చివరి సంవత్సరం చదువుతున్న ముగ్గురు జాతీయ స్థాయిలో గేట్ పరీక్షలో అర్హత అయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు గుగులోత్ అజిత్, బత్తుల శివప్రసాద్, అక్కపల్లి శ్రీనివాస్‌ను ఆయన సోమవారం అభినందించి వివరాలు వెల్లడించారు. అలాగే, సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ జాకీర్ హుస్సేన్, టి.రాఘవరాజు, ఎం.వెంకటేష్, యు.మధుబాబు, జె.గోపి, డి.రాజేంద్రప్రసాద్ కూడా విద్యార్థులను అభినందించారు.

సాయిస్ఫూర్తి విద్యార్థిని ప్రతిభ..

అఖిలభారత స్థాయిలో నిర్వహించిన గేట్‌లో గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ఏపూరి అఖిలరోహిత ప్రతిభ చాటింది. డేటా సైన్స్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఆమె ర్యాంక్ సాధించగా ఎంపీ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ట్రస్టీ బండి అన్విద, ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారితో పాటు జవహర్ అభినందించారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎస్. జయరాజు - 96528 68642